# శ్రీ శేషుదేవులు మృత్యువును ఆపేసి ఆయుష్షును ప్రసాదించినారు

మృత్యువు ఆసన్నమైన శ్రీనుబాబుతో శ్రీ గురుదేవులు ఇలా అన్నారు."అబ్బాయ్ నీవు నా శక్తి నెరుగవు. నేను ఏదైనా పట్టుబడితే అది ఎంతటిదైనా సరే ఖచ్చితముగా జరిగి తీరుతుంది. ఎంత వేగముగా వెళ్ళుచున్న ఎటువంటి బండి అయినా సరే నేను బ్రేకు వేస్తే ఖచ్చితముగా ఆగి తీరుతుంది. నీ మృత్యువును నేను ఖచ్చితముగా ఆపేస్తాను, నువ్వు ధైర్యముగా ఉండుము" అని అభయమిచ్చినారు. అభయప్రదాత శ్రీ శేషుదేవుల యొక్క అభయముతో శ్రీ శేషుదేవులు ప్రసాదించిన ఆయుష్షు శ్రీనుబాబులో ప్రవేశించినది. ఆయుష్షు ప్రదాత శ్రీ శేషుదేవుల ప్రత్యేక ప్రేమవలన, అల్పాయుష్కుడైన శ్రీనుబాబు పూర్ణాయుష్మంతుడైనాడు.

ఆరోగ్య ప్రదాత శ్రీ శేషుప్రభువు ప్రత్యేక మమకారము వలన ప్రాణాంతక వ్యాధిగ్రస్తుడైన శ్రీనుబాబు ఏ వైద్యము, ఏ ఔషదము లేకుండానే రోగ విముక్తుడై ఆరోగ్యమును, విశ్రాంతిని పొందినాడు.

అల్పాయుష్కుడైన శ్రీనుబాబు కొరకు మృత్యువుతో పోరాడి, మృత్యువును తరిమేసిన మృత్యుంజయుడు శ్రీ శేషుప్రభువు. అల్పాయుష్కుడైన శ్రీనుబాబుకు తన ఆయుష్షునే దారబోసి ప్రాణము పోసిన త్యాగమూర్తి, ప్రాణదాత శ్రీ శేషుతండ్రి.

